జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 20-08-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 105 పేజీలు: 8 వెల : రూ.7

## సిక్కోలుకు.. క్రీడలతో..

## ప్రత్యేక అనుబంధం




* 2028లో ఏపీలో జాతీయ క్రీడలు
* రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సాహం
* రైల్వేశాఖ రాయితీ పునరుద్ధరిస్తాం
* క్రీడల నిర్వహణకు దాతలు ముందుకురావాలి
* పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు
* ముగిసిన 11వ అంతర్ జిల్లా సాఫ్ట్‌బాల్ క్రీడలు
* విజేతలకు ట్రోఫీ ప్రదానం

**శ్రీకాకుళం, ఆగస్టు19 (వార్త):** క్రీడలకు శ్రీకాకుళం జిల్లాకు ఒక ప్రత్యేక అనుబంధం ఉందని కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. 11వ అంతర జిల్లా జూనియర్ సాఫ్ట్‌బాల్ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో అన్ని క్రీడలలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించాలని, 2028లో రాష్ట్రంలో జాతీయ క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు రైల్వే శాఖ ఇచ్చిన 75 శాతం రాయితీ తిరిగి పునరుద్ధరణకు కృషి చేస్తామని తెలియజేసారు. మొట్టమొదటిసారిగా ప్రపంచ స్థాయిలో ఒలింపిక్ మెడల్ సాధించిన కరణం మల్లీశ్వరి, కోడి రామ్మూర్తి శ్రీకాకుళం జిల్లాకు చెందినవారని తెలిపారు. క్రీడల నిర్వహణకు దాతలు ముందుకురావాలని కోరారు. ఒక మెరుగైన, ఆరోగ్యవంతమైన, భావితరాలకు ముందుకు నడిపించేందుకు క్రీడలు దోహదపడతాయని చెప్పారు. నేటి యువతకి క్రీడల పట్ల ఆసక్తి చూపేలా, మానసికంగా, శారీరకంగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ కోడి రామ్మూర్తి స్టేడియం పునరు ద్ధరణ పనులు త్వరగా జరిగి క్రీడాకారులకు అందుబాటు లోకి తెస్తామన్నారు. క్రీడాకారుల సమస్యలు పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తామని చెప్పారు. యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్‌డీవో శ్రీధర్, పి.సుందరరావు, సాంబ మూర్తి, రాజు, ఎస్జిఎఫ్ కార్యదర్శి బీవీ రమణ, ఎంవీ రమణ సాఫ్టబాల్ సంఘం ప్రతినిధులు, కోచ్‌లు, మేనేజర్స్, పిఇటీలు, పీడీలు పలు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.





## దువ్వాడ కథా చిత్రమ్ కోర్టుకు..

* హైకోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్సీ దువ్వాడ
* 12వ రోజుకు చేరిన వాణి న్యాయపోరాట దీక్ష
* వాణి వల్లే దువ్వాడ శ్రీనివాస్ ప్రాణానికి ముప్పు: మాధురి
* రోజుకో ట్విస్టు

**శ్రీకాకుళం క్రైం/ టెక్కలి, ఆగస్టు 19 (వార్త):** ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఫ్యామిలీ కథా చిత్రం చివరికి కోర్టుకు చేరింది. తన భార్య వాణి, కుమార్తె హైందవి తనపై దాడి చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దువ్వాడ శ్రీనివాస్ హైకోర్టును ఆశ్రయించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా సకాలంలో స్పందించడం లేదని అందులో పొందుపరిచారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. టెక్కలి పోలీసులు కూడా పూర్తి వివరాలతో సోమవారం హైకోర్టుకు వెళ్లారు. అయితే వాణి కూడా కోర్టులో న్యాయపోరాటం చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు తెలుస్తోంది.

### 12వ రోజుకు వాణి దీక్ష

వాణి చేస్తున్న న్యాయపోరాట దీక్ష సోమవారం 12వ రోజుకు చేరింది. పిల్లల భవిష్యత్ కోసం తాను ఒక అడుగు దిగుతున్నానని, పిల్లల కోసం శ్రీనివాస్‌తో కలిసి ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని వాణి చెబుతున్నారు. తాను దువ్వాడ శ్రీనివాస్‌కు ఐదు డిమాండ్లు చేయలేదన్నారు.

### నాకు శ్రీనివాస్ రెండు కోట్లు ఇవ్వాలి: మాధురి

అక్కవరం వద్ద ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కడుతున్న ఇంటి కోసం తాను రెండు కోట్లు ఇచ్చానని మాధురి సోమవారం మీడియా వద్ద వాపోయింది. ఆ ఇంటిలో తనకు కూడా వాటా ఉందన్నారు. అదే ఇల్లు వాణికి కావాలంటే రూ.2 కోట్లు నాకు ఇవ్వాలన్నారు. అప్పుడే ఆమెను ఆ ఇంటికి వెళ్లనివ్వండి. లేదంటే నేను కూడా అక్కడకు వచ్చి దీక్ష చేస్తానన్నారు. నా వల్ల శ్రీనివాస్‌కు ప్రాణహాని ఉందని వాణి చెప్పడం సరికాదని తెలిపారు. రెండేళ్లుగా శ్రీనివాస్‌కు అండగా ఉన్నానని తెలిపారు. శ్రీనివాస్‌కు వాణి వల్లే ప్రాణహాని ఉందన్నారు. ఆ ఇంటి తలుపులు పగులగొట్టి లోపలకు వచ్చేందుకు ఎవరు ప్రయత్నం చేశారో అందరికీ తెలుసన్నారు. తనకు శ్రీనివాస్ రెండు కోట్లు బకాయికి సంబంధించి చెక్కులను మీడియాకు మాధురి చూపించారు.

### రోజుకో ట్విస్టు..

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కథా చిత్రం ట్విస్టు రోజుకో మాదిరిగా మారుతోంది. మూడు ముక్కలాట మాదిరిగా రోజుకో విధంగా మలుపు తిరుగుతోంది. ఏరోజు కథ ఏవిధంగా మారుతుందో ఎవరూ ఊహించలేకపోతున్నారు. వైసీపీ అధిష్టానం కూడా ఎమ్మెల్సీ దువ్వాడ వ్యవహారంపై సీరియస్‌గా ఉన్నా.. కుటుంబ వ్యవహారం కావడంతో అంటీముట్టన్నట్టుగా ఉంది. శ్రీకాకుళం జిల్లా నేతలు కూడా వేచిచూద్దాం అన్న రీతిలో ఉన్నారు. టీడీపీ నేతలు కొందరు వాణీకి మద్దతు ఇస్తున్నట్టు భోగట్టా.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక





# అక్కుపల్లిలో నేడు వ్యాసరచన పోటీలు

మందస, ఆగస్టు 19 (వార్త): సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ అధ్యక్షుడు రాపాక ధన రాజు తెలిపారు. మాకన్నపల్లి గ్రామంలో ఈనెల 22న ప్రపంచ జానపద దినోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ విద్యార్థులకు అక్కుపల్లి హైస్కూలులో ప్రాచీన జానపద కళారూపాలు, మానవుని జీవితంపై వాటి ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.1500, రూ.1000, రూ.500లు అందజేస్తామన్నారు. పలాస నియోజకవర్గంలోని అన్ని హైస్కూళ్ల విద్యార్థులు పాల్గొనవచ్చని, 30 నిమిషాల సమయం మాత్రమే ఉంటుందన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, ఈ నెల 22న బహుమతి ప్రదానం చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 9502963442 (రాపాక ధనరాజు), 9963708029(గొరకల లోకేశ్వరరావు) అనే ఫోన్ నంబర్లుకు సంప్రదించాలని కోరారు.

# రహదారి కల్పించరూ!

- కోళ్లపేట వాసుల వినతి
- అవస్థలు పడుతున్నామని ఆవేదన

గార, ఆగస్టు 19 (వార్త): గార మండలం కోళ్లపేట గ్రామానికి సరైన రహదారి సదుపాయం లేకపోవవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు, వాహన చోదకులు వాపోతున్నారు. ఇటీవల రహదారి నిర్మాణ పనులను ప్రారంభించినా, అవి పూర్తి చేయకుండా వదిలేశారని స్థానికులు చెబుతున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారి పనులను పూర్తి చేయాలని ఆ గ్రామ ప్రజలు కోరారు.






# వీడియోగ్రాఫర్స్ సంఘటితంగా ఉండాలి

నరసన్నపేట, ఆగస్టు 19(వార్త):నరసన్నపేట వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్‌ను కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీడియోగ్రాఫర్స్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వీడియోగ్రాఫర్లు సంఘటితంగా ఉండడం ద్వారా సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఈడేరిన రైతుల కష్టాలు

- ట్రాన్స్‌ఫార్మర్ బాగు చేయించిన టీడీపీ నేత తేజ్‌కుమార్
- సొంత నిధులతో పనులు చేపట్టిన వైనం
- 1000 ఎకరాలకు అందనున్న నీరు
- రైతుల హర్షం



సారవకోట, ఆగస్టు 19(వార్త): తొగిరి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌లో కాయిల్ గత ఏడాది దొంగతనానికి గురైంది. దీనిని అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో, అది నిరుపయోగంగా మారి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రావడంతో ఈ విషయాన్ని రైతులు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వారు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు సుమారు రూ.8 లక్షల నిధులు మంజూరు చేశారు. అయితే ఈ మరమ్మత్తుల ప్రక్రియ పూర్తవడానికి సుమారుగా రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉంది.

ఈలోపు నీరు లేక పంటలు పోయే పరిస్థితి ఉందని, చెరువుల్లో కూడా పూర్తిగా నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు తమ సమస్యను టీడీపీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించి తన సొంత నిధులతో విశాఖ నుంచి ట్రాన్స్‌ఫార్మర్ అద్దెకి తీసుకొచ్చి, పనులు పూర్తి చేయించారు. దీంతో ఈ ఎత్తిపోతల పరిధిలోని సుమారు 1000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందుబాటులోకి రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో హయగ్రీవుని జయంతి



మందస, ఆగస్టు 19(వార్త): మందసలోని వాసుదేవ ఆలయంలో హయగ్రీవుని జయంతి వేడుకలు సోమవారం భక్తి, శ్రద్ధలతో జరిపారు. శ్రావణపూర్ణిమ సందర్భంగా వాసుదేవపెరు మాళ్ ఆలయం గర్భగుడిలో హయగ్రీవస్వామి చిత్రపటం ఉంచి, ప్రత్యేక పూజలు చేశారు. వేద మంత్రాలతో నివేదనలు సమర్పించారు. భక్తు లకు అర్చకుడు సచ్చిదానందపాఢి తీర్థ, ప్రసా దాలు అందజేశారు.

# సాంకేతిక సమస్యతో నిలిచిన వీడియో కాన్ఫరెన్స్



నరసన్నపేట, ఆగస్టు 19 (వార్త): డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అధికారులతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సాంకేతిక లోపంతో నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో నిలిచింది. పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్షిస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో పంచాయతీరాజ్ శాఖ అధికారులు పోలాకికి పరుగులు తీశారు.

# అన్నా.. నీ అనురాగం..!

- ఘనంగా రక్షాబంధన్ వేడుకలు
- అన్నా..తమ్ముళ్లకు రాఖీలు కట్టి తమ అనుబంధాన్ని చాటుకున్న అక్కాచెల్లెళ్లు



పోలాకి, ఆగస్టు 19(వార్త): నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సభ్యులు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం వారు ఆయనను తన కార్యాలయంలో కలిసి రాఖీ కట్టారు. ప్రజలందరికీ రక్షగా ఉండాలని కోరారు.

**మాజీ మంత్రి ఇంట..**

రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ ఇంట రక్షాబంధన్ వేడుకలు సోమవారం నిర్వహించారు. నరసన్నపేటకు చెందిన ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు పోలాకి మండలం మబగాంలోని ఆయన ఇంటికి వెళ్లి వద్ద రక్షాబంధన్ సందర్భంగా రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడపడు చులందరికీ తాను రక్షగా ఉంటానన్నారు. అనంతరం జడ్పీటీసీ సభ్యుడు కృష్ణ చైతన్యకు కూడా రాఖీ కట్టారు.

**కొత్తూరు:** రాఖీ పౌర్ణమి సందర్భంగా పాతపట్నం మాజీ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి.. పాలకొండలో ఉన్న తన సోదరుడు పాలవలస విక్రాంత్‌కు సోమవారం రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. సోదర, సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకొనే అపురూపమైన వేడుక ఈ రాఖీ పండుగ అని శాంతి అన్నారు. ఈ పర్వాదినాన సోదరుడు విక్రాంత్‌కు రాఖీ కట్టటం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలి పారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.







**సారవకోట:** సారవకోట మండలం ఆవలింగి జేబీటీ పాఠశాలలో సోమవారం రాఖీ పౌర్ణమి పురస్క రించుకొని రాఖీ పండగ సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో బాలురకు బాలి కలు రాఖీలు కట్టారు. చిన్నతనం నుంచి విద్యార్థుల్లో సోదరభావం పెంపొందించవచ్చని పాఠశాల డైరెక్టర్ మోహన్ గాంధీ అన్నారు. గ్రామాల్లో కూడా ఈ రాఖీ పండగను సందడిగా జరుపుకున్నారు.

# విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలని వినతి

సారవకోట, ఆగస్టు 19 (వార్త): బుడితిలోని జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన గృహాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని లబ్ధిదారులు కోరారు. సోమవారం మండల కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో వారు ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. తాము ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్నా, విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో నివసించేందుకు అవకాశం లేదని లబ్ధిదారు నారాయణరావు తెలిపారు. ఆయన వెంట డీఎల్డీఏ చైర్మన్ నక్క తులసీదాస్ ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రైతులకు సకాలంలో ఎరువులు అందించండి



పోలాకి, ఆగస్టు 19 (వార్త): ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సకాలంలో ఎరువులు అందించా లని దండు లక్ష్మీపురం టీడీపీ సీనియర్ నాయకులు డోల ప్రసాదరావు కోరారు. సోమవారం స్థానిక సచివాలయంలో ఎరువులు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హయాంలో ఎరువులను అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకురాలు గాయత్రి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేడు కేంద్ర మంత్రి పర్యటన



నరసన్నపేట, ఆగస్టు 19 (వార్త): కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహ న్నాయుడు మంగళవారం జిల్లాలో పర్యటించను న్నారు. ఉదయం 10-30 గంటలకు శ్రీకాకుళం లోని ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి పర్యటించనున్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు శ్రీకాకుళంలోని 80 ఫీట్ రోడ్‌లో గల కార్యాలయంలో అందుబాటులో ఉంటారని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## కిడ్నీ రోగికి భగత్‌సింగ్ ట్రస్ట్ చేయూత



కొత్తూరు, ఆగస్టు 19 (వార్త): గురండి గ్రామ పంచాయతీకి చెందిన గువ్వాడ కిరణ్ సతీమణి కృష్ణవేణి గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో దయాలసిస్, ఆసుపత్రి ఖర్చులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వీరు కొత్తూరుకు చెందిన భగత్‌సింగ్ ట్రస్ట్ వారిని సంప్రదించగా వారు తక్షణమే స్పందించారు. ఆసుపత్రి ఖర్చులకు రూ.20000 అందించారు. ఈ ట్రస్ట్ సభ్యు లను ఆ గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు.

## పుట్టిన రోజున యువకుడు అభి ఔదార్యం



మందస, ఆగస్టు 19(వార్త): పుట్టినరోజున ఓ యువకుడు తన ఉదారతను చాటుకున్నాడు. విందులు, వినోదాలంటూ హడావుడి చేయకుండా అనాథ పిల్ల లకు అన్నదానం చేశాడు. మందస మండలంలోని సొండిపూడి పంచాయతీ సర్పంచ్ చిప్పల నళిని, శ్రీనివాసరావు దంపతుల కుమారుడు అభి పుట్టినరోజు సోమవారం కావడంతో వితరణ చేయాలని నిర్ణయించుకున్నారు. రౌతుపోలమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో సీతయ్య ఫౌండేషన్ మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల, పునరావాస కేంద్రంలోని అనాథ పిల్లలు, వృద్ధులకు అన్నదా నం చేశాడు. అభి ఔదార్యాన్ని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో రౌతు పోలమ్మసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఔగాన ఈశ్వరరావు, చింతాడ లక్ష్మీనారాయణ, మద్ది సురేష్ పాల్గొన్నారు.

## కనకదుర్గ ఆలయంలో క్లూస్ టీం పరిశీలన



సారవకోట, ఆగస్టు 19(వార్త): సారవకోట మండలం బుడితి గ్రామంలోని స్థానిక విజయ కనకదుర్గ ఆలయంలో జరిగిన చోరీ ఘటనలో దర్యాప్తు ముమ్మ రంగా కొనసాగుతోంది. కేసు నమోదు చేసిన ఎస్ఐ జి.అప్పారావు సోమవారం క్లూస్ టీంకు సమాచారం అందించారు. ఈ మేరకు మధ్యాహ్నం ఆలయానికి చేరుకున్న క్లూస్ టీం ఆలయ పరిసరాలను పరిశీలించారు. వేలి ముద్రలను సేకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అప్పారావు మాట్లాడుతూ అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నామని స్పష్టం చేశారు.

## రేపు మందస మండల సమావేశం

మందస, ఆగస్టు 19 (వార్త): మందస మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 21న స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావు చెప్పారు. ఉదయం 10 గంటలకు ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. సభ్యులు,ఆహ్వానితులు తప్పక హాజరు కావాలని కోరారు.

## వంతెన నిర్మించరూ..!

- ఉప్పరపేట వాసుల వినతి
- ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన



**జలుమూరు, ఆగస్టు 19 (వార్త):** పర్లాం పంచాయతీ ఉప్పరపేట గ్రామం వద్ద వంతెన కూలిపోయి ఏడాదవుతోంది. కానీ నేటికీ వంతెన నిర్మాణాన్ని చేపట్టకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పర్లాం ఇసుక ర్యాంపు నుంచి అధిక లోడ్‌తో లారీలు రాకపోకలు సాగించడంతో గత ఏడాది ఆగస్టు 14న వంతెన కూలిపోయింది. గత వైసీపీ హయాంలో కూలిన వంతెనకు నిధులు మంజూరు చేస్తామని చెప్పినప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి, తమ ఇక్కట్లను తీర్చాలని ఆ గ్రామ వాసులు కోరుతున్నారు.

# నైతిక విలువలు నేర్పేది సాంఘిక శాస్త్రమే



సంతబొమ్మాళి, ఆగస్టు 19(వార్త): సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండ లాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్రలో ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. తొలుత ఇటీవల కోల్‌కతాలో హత్యాచారానికి గురైన వైద్య విద్యార్థిని మౌమిత్ దేబనాథ్ ఆత్మకి శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలకు నైతిక విలువలు నేర్పి ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేది సాంఘిక శాస్త్రమన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నవ సమాజ నిర్మాత అని, విద్యార్థులకు రోల్ మోడల్‌గా ఉండాలని సూచించారు. పాఠశాల సముదాయ కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ నవ సమాజ నిర్మాత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడని, తన బోధన ద్వారా విద్యార్థుల్లో సామాజిక స్పృహ, ప్రజాస్వామ్య విలువలు నేర్పాలని అన్నారు. ఆధునిక బోధనా పద్ధతుల ద్వారా సాంకేతికతను జోడించి ప్రతి ఉపాధ్యాయుడు బోధించాలని సూచించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పల భానుమూర్తి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో బోధించి ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నడుం బిగించాలని కోరారు. సాంఘిక శాస్త్రంలో నూతన పోకడలను ఉపాధ్యాయులు కె.తవిటిరెడ్డి, విష్ణు, బి.పాపారావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి.చందనరావు, ఎస్.రామారావు, కె.లక్ష్మీనారాయణ, జనార్దనరావు, తిరుమల రావు, సుజాత, గిరిజాలక్ష్మి, రెండు మండలాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే శిరీషా పరామర్శ





మందస,ఆగస్టు 19(వార్త): మందస మండలంలోని పలు కుటుంబాలను ఎమ్మెల్యే గౌతు శిరీషా సోమవారం పరామర్శించారు. కొంకడాపుట్టి పంచాయతీ కుల్లోగాం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సవర శంకరరావు తల్లి మరణించగా, ఆమె కుటుంబాన్ని పరామర్శించి, సంతాపం తెలిపారు. హరిపురం గ్రామానికి చెందిన కణగల జగ్గారావు భార్య పార్వతి గుండెపోటుతో మరణించగా.. ఆయనను ఓదార్చారు. ఆమె వెంట టీడీపీ మండలఅధ్యక్షుడు భావన దుర్యోధన, రట్టి లింగరాజు, అగ్గన్న జగన్నాయకులు, లబ్బ రుద్రయ్య, ఎం.నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# 117 జీవో రద్దు చేయాలి



మందస, ఆగస్టు 19 (వార్త ): విద్యా వ్యవస్థను దెబ్బ తీసే 117 జీవో రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక నాయకులు డిమాండ్ చేశారు. పని సర్దుబాటు ప్రక్రియను బహిష్కరిస్తూ, మందస మండల విద్యా శాఖాధికారి-1 ఎం.లక్ష్మణరావు, ఎంఈవో-2 ఎం.భాస్కరరావుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 117 జీవో రద్దు చేయకపోవడంతో పాఠశాల విద్యా వ్యవస్థ కునారిల్లే పరిస్థితిలోకి దిగజారిందని వాపోయారు. ప్రస్తుతం జరుగుతున్న పని సర్దుబాటు ప్రక్రియలో వ్యత్యాసాలను సరిదిద్ది ఆ ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి వేదిక నాయకులు గవ్వ భీమారావు, వి.మురళి, జె.రవికుమార్, దుర్గాప్రసాద్‌పాణిగ్రహి,జగదీష్ బడిత్య, ప్రభాకర్ పట్నాయక్ , బమ్మిడి బైరాగి, ఎం.రాము, దూగాన మాధవరావు, ఎం.చిత్రసేను, సత్యానంద బెహరా, ఎం.శాంతి, పి.కృష్ణారావు, ఎస్.ప్రసాద్, పీతాంబరమాలి పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## శ్రీకాకుళం

## దొంగలు అరెస్టు

**ఆమదాలవలస, ఆగస్టు 19 (వార్త):** జిల్లాతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో చోరీ లకు పాల్పడిన నలుగురు దొంగలను అరెస్టు చేసినట్లు సీఐ గొంప వాయునందన్ దివాకర్ యాదవ్ తెలిపారు. సోమవా రం స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్వతీశునిపేట జంక్షన్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా మూడు బైక్లపై నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో పట్టుకున్నామన్నారు. వారిని విచారించగా బైక్లు దొంగిలించి ఒడిశాలో విక్రయిస్తున్నట్లు చెప్పారు. వారి నుంచి తొమ్మిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరంతా ఆమదాలవలసకు చెందిన వారని, వీరిలో ఇద్దరు మైనర్లు ఉన్నారని తెలిపారు. కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు చెప్పారు. సమావేశంలో ఎస్ఐ వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వండి

### * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ * 130 వినతులు స్వీకరణ

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు19 (వార్త):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం)లో అందిన అర్జీదారుల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి అప్పారావు, ప్రత్యేక ఉపక్ కలక్టర్ రామ్మోహనరావు, డిఆర్డిఎ, పి.డి కిరణ్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులు ఆదేశించారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీ దారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. పెండింగ్, బియాండ్ ఎస్ఎల్ఎ, రీ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కర తీరు ఉండాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 130 అర్జీలు స్వీకరించారు.







### వ్యాయామశాలకు రక్షణ కల్పించండి

శ్రీకాకుళం రూరల్ మండలం నియోజకవర్గ పరిధిలో పెద్దపాడు, పాత్రునివలస జాతీయరహదారి సమీపంలో సర్వే నెంబర్ 248/1లోగల 1.06 సెంట్ల భూమిలోగల ఐదు సెంట్ల స్థలంలో పెద్దపాడు గ్రామస్థులు, పెద్దలు ఇచ్చిన విరాళాలతో వ్యాయామ శాలను గతంలో నిర్మించారని, దీన్ని కొందరు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని యువత కొందరు మీ కోసంలో వినతిపత్రం అందజేశారు. కలగదండు మల్లేష్ తదితరులు ఈ స్థలానికి సంబంధించి తప్పుడు ధ్రువపత్రాలను సృష్టించి గొడవలు సృష్టిస్తున్నారన్నారు. సమగ్ర విచారణ జరిపి వ్యాయామ శాలకు రక్షణ కల్పించాలని కోరుతూ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు.

### ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం: ఎస్పీ

శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా పిర్యాదు నమోదు, పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను చట్ట పరిధిలో పూర్తి స్థాయిలో పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 46 మంది పలు సమస్యలను వినతులు అందించారు.

# పారిశ్రామిక అభివృద్ధితోనే ఆర్థిక ప్రగతి

### * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం టౌన్, ఆగస్టు 19 (వార్త):** పారిశ్రామిక అభివృద్ధి తోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధ్యమని, అందుకోసం పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ డీఐఈపీసీ సభ్యులను ఆదేశించారు. కలెక్టరేట్లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ ప్రత్యేక సమావేశంలో సోమవారం సాయంత్రం ఆయన మాట్లాడారు. నూతన పారిశ్రామిక విధానం 2024-2029 లో భాగంగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించామని, పరిశ్రమలే జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువుపట్టు అని ఆదిశగా జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పథంలోకి తీసుకు రావాలన్నారు. ఇందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే లా పరిశ్రమలశాఖ, బ్యాంకు అధికారులు దృష్టి సారించాలన్నారు పారిశ్రామిక అభివృద్ధి పాలసీ(ఐడీపీ)లను అనుసరించి జిల్లాలో అన్ని సెక్టార్లలో అభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించాలని వివరించారు. జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ జె ఉమామహేశ్వర రావు సంబంధిత వివరాలను సమావేశంలో కలెక్టర్కు వివరించారు. కార్యక్రమంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, శ్రీకాకుళం ఆర్డీవో సిహెచ్ రంగయ్య, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ రాణి మోహన్, ఎల్డిఎం సూర్య కిరణ్, పరిశ్రమల శాఖ ఏడీలు రమణారావు, రఘునాథ్, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్లు రావణబ్రహ్మ, దిలీప్ కుమార్, రవి కుమార్ లతో పాటు జయ, రమాదేవి, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



## 21 నుంచి ఎస్ఎస్ఆర్ సర్వే

### * జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు

**శ్రీకాకుళం, ఆగస్టు 19 (వార్త):** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రత్యేక సమ్మరీ రివిజన్ 2025 షెడ్యూల్ కోసం బుధ వారం నుంచి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.అప్పారావు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో సోమవారం మధ్యాహ్నం ఆయన మాట్లాడారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి ఉపాధ్యాయ ఓటర్ల నమోదు కోసం సెప్టెంబర్ 30వ తేదీన షెడ్యూల్ను విడుదల చేస్తామని చెప్పారు. అలాగే 2025 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే విధంగా బుధవారం నుంచి జరిగే ఇంటింటి సర్వేలో బూత్ లెవెల్ ఆఫీసర్లు వారికి అవగాహన కల్పిస్తారన్నారు. సాధారణ కొత్త ఓటర్ల నమోదుకు, బదిలీకి, చిరునామా మార్పునకు, ఫోటో మార్చుకొనుటకు ఇప్పుడు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పీఎంజే బాబు (టిడిపి), రౌతు శంకరరావు (వైయస్సార్సీపి), లాస సోమేశ్వరరావు (బీఎస్పీ), రట్టి ప్రకాష్ రావు (సిపిఎం) ప్రతినిధులు హాజరయ్యారు.





## జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం సందర్శన

**శ్రీకాకుళం రూరల్, ఆగస్టు19 (వార్త):** తండేవలస గ్రామంలోని పోలీసు శిక్షణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సోమవారం సందర్శిం చారు. శిక్షణ కేంద్రంలో సిబ్బంది వివరాలు, వారి విధి విధానాలు, తరగతి గదులు, పోలీసు బ్యారాక్స్, మైదానం, పరిసరాలను పరిశీలించారు. శిక్షణ పొందుతున్న పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రస్తుత సామాజిక పరిస్థితులు, ప్రజలతో ఎలా ప్రవర్తించాలి, నీతి, నైతికత యొక్క ప్రాముఖ్యత, శిక్షణలో నేర్చుకున్న చట్టాల అమలు తదితర అంశాలపై వివరించారు. ఆయన వెంట ఎస్ఐ ఖాదర్ భాషా, శిక్షణ కేంద్రం సిబ్బంది ఉన్నారు.

## 'తెప్పల'కు తెలుగు భాషా పురస్కారం




**పలాస, ఆగస్టు 19 (వార్త):** పలాసకు చెందిన జన జాగృతి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ తెప్పల కృష్ణమూర్తికి తెలుగు భాషా పురస్కారం లభించింది. ఈనెల 18న శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో డా.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అంబేద్కర్ సామాజిక భవనంలో తెలుగు భాషా దినోత్సవ సంబరాలు, 138వ జాతీయ శతాధిక కవిసమ్మేళనం కార్యక్రమాలు నిర్వహించారు. నటుడు, జనజాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు, కవి డా.తెప్పల కృష్ణ మూర్తి (పలాస) స్వర్గం కన్న నా భారత్ మిన్న' అను కవితా గానం చేసి ప్రశంసలు పొందారు. ఈ సందర్భముగా కృష్ణమూర్తిని దుశ్శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో శ్రీశ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్య క్షురాలు జి.ఈశ్వరీ భూషణం, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, చిట్టి లలిత, సత్యనారాయణ, డా.పార్థసారథి సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్, జనజాగృతి, ఉద్దానం సాహితీ వేదిక, లలిత కళారంజని అధ్యక్షులు హనుమంతు ఎండుదొర, కుమార్ నాయక్, లండ రుద్రమూర్తి, చిన్నాచారి తదితరులు అభి నందనలు తెలిపారు.

## పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సుందర్ సింగ్



**పలాస, ఆగస్టు 19 (వార్త):** పలాస నియోజకవర్గ పాస్టర్స్, లీడర్స్ అసో సియేషన్ అధ్యక్షుడిగా బిషప్ ఎస్ సుందర్ సింగ్ను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ తిలక్ నగర్లోని ఎరుషలేము ప్రార్థన మందిరంలో సోమవారం పలాస నియోజకవర్గం పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసి యేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గ కమిటీ ని ఎంపిక చేశారు. సెక్రెటరీగా సూరాడ యాకోబుని, ట్రెజరర్గా ఎస్ చిరంజీవి లను నియమించారు. నియోజకవర్గంతో పాటు పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ఫెలోషిప్కు ప్రెసిడెంట్గా కూను జోసెఫ్ సెక్రటరీగా బిసఫ్ సుందర్ సింగ్, ట్రెజ రర్గా అమ్మాల కిరణ్ కుమార్లను నియమించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్య క్షుడు రెవరెండ్ పి.కృపానందం, రాష్ట్ర క్రైస్తవ నాయకులు డివిడివి కుమార్ (బోసు బాబు) హాజరై నూతన కార్యవర్గానికి పలు సూచనలు చేశారు. నియోజక వర్గ పరిధిలో పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాలు నుంచి 80 మంది పాస్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రేపు భారత్ బంద్

**కొత్తూరు, ఆగస్టు 19 (వార్త):** ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం బంద్ నిర్వహిస్తున్నట్టు దళిత మహాసభ సభ్యులు తెలిపారు. ఈ మేరకు సహకరించాలని సీఐ ప్రసాదరావుకు సోమవారం వినతిపత్రం అందించారు. ఎస్సీ వర్గీకరణను తక్షణం నిలుపుదల చేయాలని కోరారు. కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కొత్తూరు మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు టొంపల తిరుపతి, పడాల నాగభూషణం, రామ కృష్ణ, కృష్ణ, వడమ శ్రీను, బాలకృష్ణ తదితరులున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఆదిత్యుని సన్నిధిలో కమ్యూనికేషన్ డీఐజీ

**అరసవల్లి, ఆగస్టు 19 (వార్త):** ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామిని సోమవారం ఉదయం మంగళగిరి నుంచి డీఐజీ కమ్యూనికేషన్ ఎన్.ఎస్.జె.లక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ ఘన స్వాగతం పలికారు. తదుపరి ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. వారికి స్వామి వారి ప్రసాదాలను, స్వామి వారి జ్ఞాపికను ఆలయ జూనియర్ అసిస్టెంట్ బీఎస్ చక్రవర్తి అందజేశారు.

### మహిళలకు భద్రత కల్పనలో..

# పశ్చిమ బెంగాల్ సీఎం విఫలం

**శ్రీకాకుళం, ఆగస్టు 19(వార్త):** కోల్‌కతా నిర్భయ కేసులో నిందితులు ఎంతటి వారైనా తక్షణం ఉరి తీయాలని బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం బీజేపీ మహిళా మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం ఏడు రోడ్ల కూడలి నుంచి సూర్యమహల్ కూడలిలోని వివేకానంద విగ్రహం వరకు కొవ్వొత్తులతో మహిళలు డాక్టర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ర్యాలీ తీశారు. పశ్చిమబెంగాల్ సీఎంగా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఓ మహిళ ఉన్నప్పటికీ అక్కడ మహిళలకు భద్రత కల్పించలేకపోతున్నారన్నారు. మెడికల్ కళాశాలలో జూనియర్ మహిళా డాక్టర్ ను పాశవికంగా అత్యంత దారుణంగా అత్యాచారం చేసి హత్య చేస్తే సాక్ష్యాధారాలు నాశనం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన వైఖరి అనేక అనుమానాలు తావిస్తున్నాయన్నారు. మమత బెనర్జీ తన ముఖ్య మంత్రి పదవికి రాజీనామా చేయాలని మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి భైపల్లి రాజేశ్వరి, సింధురా ఆసుపత్రి ఎం.డి డాక్టర్ సింధూర కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శవ్వాన ఉమామహేశ్వరి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పేడాడ సూర్యకుమారి, వి.వరలక్ష్మి, చింతపల్లి దుర్గారావు గాంధీ, బీన వంశి, కోరాడ అప్పల రాజు, సరళ, పూజారి చెల్లయ్య, ఆరంగి తిరుపతిరావు, వి ఉమామహేశ్వరరావు, మామిడి శ్రీకాంత్, గురుగుబెల్లి రాజు, పారనంది విజయకుమార్, లక్ష్మీనారాయణ, పి సూర్యారావు, గోపీ, ప్రభావతి, కామేశ్వరి, ఈశ్వరమ్మ విద్యార్థులు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

* వైద్యురాలిని హత్య చేసిన నిందితులను ఉరి తీయాలి
* బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు
* బీజేపీ మహిళా మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ






# ఉపాధ్యాయుల తిరుగుబాటు

* పని సర్దుబాటును నిరసిస్తూ విధుల బహిష్కరణ
* ఎంఈవోలకు వినతిపత్రాలు

**హిరమండలం, ఆగస్టు 19 (వార్త):** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య పిలుపు మేరకు జిల్లాలో ఉపాధ్యాయులు ఆందోళన కార్యక్రమాలకు దిగారు. పని సర్దుబాటును నిరసిస్తూ ఎంఆర్‌సీ కార్యాలయంలో నిర్వహించిన ఈ ప్రక్రియను బహిష్కరించారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కె.శాంతారాం మాట్లాడుతూ పని సర్దుబాటు వల్ల ఉపాధ్యాయులకు నష్టం జరుగుతుందన్నారు. దీన్ని ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు.

**కవిటి:** ఉపాధ్యాయుల పని సర్దుబాటు అసంబద్ధంగా ఉందని వెంటనే నిలిపివేయాలని ఫ్యాప్టో, జాక్టో మండల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా ఫ్యాప్టో, జాక్టో, పోర్టో పిలుపు మేరకు ఉపాధ్యాయులు విధులు బహిష్కరించారు. ఎంఈవో ధనుంజయ మాఝిని కలిసి సమస్య వివరించారు. వినతి పత్రం అందించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓలు లక్ష్మణరావు, భాస్కరరావుకు అందజేశారు.

**టెక్కలి:** పలువురు ఉపాధ్యాయులు పని సర్దుబాటు విధులను బహిష్కరించారు. అనంతరం మండల విద్యాశాఖాధికారులు తులసీరావు, చిన్నవాడులకు వినతిపత్రం అందజేశారు. మెరిట్ కం రోస్టర్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సబ్జెక్టు కాంప్లెక్స్ సమావేశాలు జరుగుతుండగా వర్క్ ఎడ్జెస్ట్‌మెంట్ వాయిదా వేయాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు గణపతిరావు, తమ్మినాన వైకుంఠరావు, ఏపీటీఎఫ్ నాయకులు నేతాజీ, శ్రీనివాస్, ఆది నారాయణ, సురేష్, మోహనరావు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413